


# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

శుక్రవారం,
ఏప్రిల్ 25, 2025

సంపుటి : 10 సంచిక :14 రంగారెడ్డి ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ పేజీలు 8 వెల 4/-

## పహల్గాం ఉగ్ర దాడి.. హైదరాబాద్‌లో హైఅలర్ట్



## నేడు కశ్మీర్‌కు రాహుల్



## ఆ దిశగానే భారత్ సమ్మిట్: డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క





## కశ్మీర్‌లో ఎన్‌కౌంటర్.. జవాను వీరమరణం

జమ్ము: జమ్మూ కశ్మీర్‌లోని ఉధంపూర్‌లో గురువారం చోటు చేసుకున్న ఎన్‌కౌంటర్‌లో ఆర్మీ ప్రత్యేక విభాగం జవాను ఒకరు అసువులు బాశారు. ఉగ్రవాదుల కదలికలపై విశ్వసనీయ సమాచారం అందుకున్న బలగాలు డుడు-బసంత్‌గఢ్ ప్రాంతంలో కూంబింగ్ చేపట్టాయి. ఈ సందర్భంగా తారసపడిన ఉగ్రమూకలు బలగాలపైకి అకస్మాత్తుగా కాల్పులకు దిగాయి. ఘటనలో హవల్దార్ ఝుంటు అలీ షేక్ నేలకొరిగారు. అనంతరం కూడా ఎదురు కాల్పులు కొనసాగాయి. ఈ సందర్భంగా బలగాలు నలుగురు అనుమానితులను అదుపులోకి తీసుకుని ప్రశ్నిస్తున్నాయి. కాగా, గత 24 గంటల్లో చోటుచేసుకున్న మూడో ఎన్‌కౌంటర్ ఇది. బుధవారం బారాముల్లాలోని ఉడి నాలా వద్ద జరిగిన భీకర ఎదురుకాల్పుల్లో ఇద్దరు ఉగ్రవాదుల హతమవ్వడం తెల్సిందే.


# ముష్కర మూకలను మట్టిలో కలిపేస్తాం: ప్రధాని మోదీ

ఉగ్రవాదులను, వారికి మద్దతిస్తున్న వారిని కలలో కూడా ఊహించలేని విధంగా శిక్షిస్తాం

ఎక్కడ దాక్కున్నా సరే వెతికి మరీ పట్టుకొస్తాం

ఉగ్రవాద శేషాన్ని అంతం చేసే సమయం వచ్చింది

ప్రధాని మోదీ హెచ్చరిక



మధుబని: పహల్గాంలో పర్యాటకులను పొట్టనపెట్టుకున్న ఉగ్రవాదులు భూమండలంలో ఎక్కడ దాక్కున్నా సరే వెతికి మరీ పట్టుకొని శిక్షిస్తామని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తేల్చిచెప్పారు. ఉగ్రవాదులకు, వారికి మద్దతిస్తున్న దుష్ట శక్తులకు తగిన శిక్ష విధించక తప్పదని హెచ్చరించారు. గురువారం బిహార్‌లోని మధుబనిలో జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవంలో ప్రధానమంత్రి పాల్గొన్నారు. రూ.13,500 కోట్ల విలువైన ప్రాజెక్టులను ప్రారంభించారు. మరికొన్నింటికి శంకుస్థాపన చేశారు. అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్, నమో భారత్ ర్యాపిడ్ రైలుతోపాటు మరికొన్ని రైళ్లను ప్రారంభించారు. జాతీయ పంచాయత్ అవార్డులు ప్రదానం చేశారు. పహల్గాం మృతులకు సంతాప సూచకంగా బహిరంగ సభలో తొలుత

(మిగతా 2వ పేజీలో)



## అందుకే మేడిగడ్డ బరాజ్ కుంగింది

**సికెంట్ పైల్స్ నిర్మాణంలో లోపంతోనే బుంగలు ఏర్పడి బరాజ్ కుంగింది**

**మరెన్నో బుంగలు ఏర్పడి ఉండొచ్చు.. మళ్లీ ఇలాంటి ఘటనలు జరగొచ్చు**

**సైట్ పరిశోధనలు, డిజైన్లు, నిర్మాణం, పర్యవేక్షణ అంతా లోపభూయిష్టం**

**అన్నారం, సుందిళ్ల బరాజ్‌లలో సైతం ఇదే తరహాలో లోపాలు**

**3 బరాజ్‌లపై అధ్యయనం చేయాలి.. ఎన్డీఎస్‌ఏ తుది నివేదికలో స్పష్టీకరణ**

హైదరాబాద్: కాళేశ్వరం ప్రాజెక్టులో భాగమైన మేడిగడ్డ బరాజ్ నిర్మాణంలో నాణ్యత పర్యవేక్షణ కొరవడటంతోనే 7వ బ్లాక్ కుంగిపోయిందని నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ (ఎన్డీఎస్ఏ) నిపుణుల కమిటీ తేల్చింది. బరాజ్ పునాదుల(ర్యాఫ్ట్) కింద సికెంట్ పైల్స్‌ను నీళ్లను నిలువరించేలా నిర్మించడంలో విఫలమైనట్టు నిర్ధారించింది. దీంతో ఇసుక భారీగా కొట్టుకుపోయి పునాదుల కింద పెద్దపరిమాణంలో బుంగలు ఏర్పడ్డాయని నిర్ధారించింది. బరాజ్‌కి ఎగువన 20%-%21 పియర్ల మధ్య ఏర్పడిన భారీ గుంత, 17వ పియర్‌కి దిగువన ఏర్పడిన గుంతలే దీనికి సంకేతమని స్పష్టం చేసింది. సికెంట్ పైల్స్(కటాఫ్ వాల్స్) విఫలం కావడంతోనే మేడిగడ్డ బరాజ్ కుంగిందని పేర్కొంది. బరాజ్‌లో ఇలాంటి బుంగలు మరిన్ని ఉండటానికి ఆస్కారముందని, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు మళ్లీ జరగవచ్చని హెచ్చరించింది. అన్నారం, సుందిళ్ల బరాజ్‌ల సికెంట్ పైల్స్ నిర్మాణంలో సైతం ఇదే తరహా వైఫల్యాలున్నట్టు గుర్తించింది. కాళేశ్వరం ప్రాజెక్టులోని మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బరాజ్‌ల వైఫల్యాలపై సుదీర్ఘ అధ్యయనం అనంతరం కమిటీ రూపొందించిన తుది నివేదికలో ఈ విషయాన్ని స్పష్టం చేసింది. మేడిగడ్డ బరాజ్ డిజైన్లు, నిర్మాణాన్ని పరీక్షించాక ఎన్నో లోపాలను గుర్తించినట్టు కమిటీ తెలిపింది. నిర్మాణానికి ముందు నిర్వహించిన సైట్ పరిశోధనలు, మోడల్ స్టడీస్, హైడ్రాలిక్, స్ట్రక్చరల్ అండ్ జియోటెక్నికల్ డిజైన్, నిర్మాణం, నాణ్యత పర్యవేక్షణ, నిర్వహణ, పర్యవేక్షణతోపాటు బరాజ్ రక్షణకి

(మిగతా 2వ పేజీలో)



## రాష్ట్రపతితో అమిత్ షా, జై శంకర్ కీలక భేటీ

న్యూఢిల్లీ: కశ్మీర్‌లో అమాయక పర్యాటకులపై ఉగ్రవాదుల మెరుపుదాడి నేపథ్యంలో క్షీణించిన భారత్, పాక్ సత్సంబంధాలు, జమ్మూకశ్మీర్‌లో తాజా పరిస్థితి తదితరాలపై తాజా వివరాలు అందించేందుకు కేంద్ర హోం మంత్రి అమిత్ షా, విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్‌లు గురువారం ఢిల్లీలో రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ముతో భేటీ అయ్యారు. సింధూ నదీజలాల ఒప్పందాన్ని భారత్ పక్కనబెట్టడం, సిమ్లా ఒప్పందం నుంచి పాకిస్తాన్ వైదొలగడంతో మారిన పరిణామాలపై రాష్ట్రపతి ముర్ముతో మంత్రులిద్దరూ మాట్లాడారు. రాష్ట్రపతితో అమిత్ షా, జైశంకర్ భేటీ ఫొటోను రాష్ట్రపతి భవన్ కార్యాలయం తన సామాజిక మాధ్యమ 'ఎక్స్' ఖాతాలో పోస్ట్ చేసింది. నేతలిద్దరూ రాష్ట్రపతికి ఉగ్రదాడి సంబంధ అంశాలు, తదనంతర పరిణామాలను వివరించినట్లు తెలుస్తోంది.



## పంజాగుట్ట కేసులో మాజీ ఎమ్మెల్యే షకీల్ అరెస్ట్

# ప్రపంచానికి మోడల్‌గా తెలంగాణను చూపుతాం

'భారత్ సమ్మిట్%-%2025' నిర్వహణపై మీడియాతో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క



హైదరాబాద్: తెలంగాణను ప్రపంచానికి ఒక మోడల్‌గా చూపేందుకు రెండు రోజుల భారత్ సమ్మిట్%-%2025 అంతర్జాతీయ సదస్సును రాష్ట్ర ప్రభుత్వం ఓ గొప్ప కార్యక్రమంగా నిర్వహించనుందని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. హైదరాబాద్‌లోని హెచ్ఐసీసీ వేదికగా శుక్ర, శనివారాల్లో సదస్సును నిర్వహించనున్న నేపథ్యంలో నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డితో కలిసి భట్టి గురువారం మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్ మూల సిద్ధాంతాలైన అహింస, సత్యం, న్యాయం, ప్రజాస్వామ్యం వంటి అంశాలపై చర్చించేందుకు సుమారు 100 దేశాలకు చెందిన ప్రభుత్వాధినేతలు, ఎంపీలు, జాతీయ పార్టీల నాయకులు, కార్పొరేట్ దిగ్గజాలు, థింక్ ట్యాంకర్స్ మొత్తంగా 450 మంది ప్రతినిధులు హాజరవుతారని తెలిపారు. అమెరికా, రష్యాల మధ్య ప్రచ్ఛన్న యుద్ధం కొనసాగుతున్న వేళ భారత్ ఎటువైపు మొగ్గు చూపకుండా అలీన విధానాన్ని ఎంచుకొని ముందుకెళ్లిందని భట్టి గుర్తుచేశారు. దేశంలో అతిపెద్ద ప్రజాస్వామ్య రాజకీయ పార్టీగా కాంగ్రెస్ నిలబడిందని.. అలీన విధానాన్ని నాటి కాంగ్రెస్ ప్రభుత్వాలు ముందుకు తీసుకువెళ్లాయని చెప్పారు. రాహుల్ గాంధీ ఆలోచన మేరకు రాష్ట్ర ప్రభుత్వం ప్రపంచ దేశాల ప్రతినిధులను వివిధ అంశాలపై చర్చించేందుకు ఆహ్వానించిందని వివరించారు. ఈ సమావేశాల్లో రాష్ట్ర అభివృద్ధి, వనరులు, సంక్షేమ కార్యక్రమాల గురించి వివరించేందుకు ప్రత్యేక స్లాట్ కేటాయించామని తెలిపారు. ప్రపంచ పటంలో హైదరాబాద్‌ను నిలిపేందుకు ఈ సదస్సు ఉపయోగపడుతుందన్నారు. మంత్రి ఉత్తమ్ మాట్లాడుతూ సదస్సుకు ప్రపంచ దేశాల నుంచి ప్రతినిధులు రానుండటం తెలంగాణకు గర్వకారణమన్నారు. ఈ సదస్సు ద్వారా తెలంగాణ అభివృద్ధిని, (మిగతా 2వ పేజీలో)

వార్త మిర్రర్
తెలుగు దినపత్రిక

విలేకరులుగా పనిచేయాలనుకుంటున్న వారికి ఇదే మా ఆహ్వానం

హైదరాబాద్ కేంద్రంగా వెలువడుతున్న వార్తా మిర్రర్ తెలుగు డిజిటల్ దినపత్రికలో జిల్లా, నియోజకవర్గ, మండల కేంద్రాలవారిగా పనిచేయాలని ఆసక్తి ఉన్న విలేకరులకు ఇదే మా ఆహ్వానం

గణేష్ సాగర్
నెట్ వర్క్ ఇంచార్జ్
Cell : 919908710655





# కొత్తపేట విక్టోరియా మెమోరియల్ స్కూల్‌లో కెఆర్‌సి ఫౌండేషన్ ఆధ్వర్యంలో క్రీడా దుస్తుల పంపిణీ

## విద్యార్థులు క్రీడా నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలి
## కె ఆర్ సి ఫౌండేషన్ అధినేత కర్నే రవిచరణ్

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి : కొత్తపేట్ విక్టోరియా మెమోరియల్ స్కూల్ లో కె ఆర్ సి ఫౌండేషన్ అధినేత కర్నే రవిచరణ్ సహకారంతో విద్యార్థిని, విద్యార్థులకు క్రీడా దుస్తులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కర్నే రవిచరణ్ మాట్లాడుతూ విద్యార్థిని, విద్యార్థులు చదువుతోపాటు క్రీడా నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలని అన్నారు, చదువు తో పాటు ప్రవర్తన, నడవడిక, సమాజం పట్ల బాధ్యత, తల్లిదండ్రుల పట్ల గౌరవం, విద్యను బోధించే ఉపాధ్యాయుల పైన గౌరవం, తోటి విద్యార్థుల పట్ల స్నేహం సహాయ సహకారాల వంటి గుణాలను పెంపొందించుకోవాలని విద్యార్థులకు తెలిపారు, ఈ కార్యక్రమంలో విక్టోరియా మెమోరియల్ స్కూల్ సూపర్డెంట్ పార్వతి, వైస్ ప్రిన్సిపాల్ ప్రసాద్ వాకర్, అసోసియేట్ గౌరవ అధ్యక్షులు నర్సింగ్ గౌడ్, పి ఈ టి రవి, గౌతమి, రాచకొండ రవీంద్ర చారి, కొండా గిరి గౌడ్, తదితరులు పాల్గొన్నారు

# వీళ్లు తండ్రి చాటు బిడ్డలు అనుకున్నాను... కానీ! చంద్రబాబు

మైండ్ సెట్‌ను మార్చుకుంటే ఏదైనా సాధించగలరని అతి చిన్న వయసులోనే పుస్తకం రాసి నిరూపించిన శరణిని అభినందిస్తున్నా.

**ఎన్టీఆర్ కష్టపడి పైకొచ్చారు**

చిరంజీవి ఒక సంకల్పం తీసుకుని అద్భుత నటుడు అయ్యారు. చిరంజీవి తన జీవితంలో పాజిటివ్ మైండ్‌సెట్ అభివృద్ధి చేసుకుని లక్ష్యాన్ని ఛేదించేవరకు నిరంతర కృషి చేశారు. ఎన్టీఆర్ ఉన్నంతకాలం చిరంజీవి ఒక స్థాయికి ఎదిగారు. ఎన్టీఆర్ రాజకీయాల్లోకి వచ్చాక ఆకాశమే హద్దుగా చిరంజీవి మహానటుడిగా ఎదిగారు. ప్రతి వ్యక్తి జీవితంలో ఛాలెంజ్, సంక్షోభం వస్తాయి. ఏ రాజకీయ నాయకుడికి రానన్ని సంక్షోభాలు నాకు వచ్చాయి. వాటిని బలంగా ఎదుర్కొని పైకి వచ్చాను. గాంధీ, అంబేద్కర్ సాధారణ కుటుంబం నుంచి వచ్చారు. అంబేద్కర్ అంటరాని తనం, అవమానాలు భరించి రాజ్యాంగాన్ని రాసి చిరస్థాయిగా భావితరాలకు ఆదర్శంగా నిలిచారు.

**అమరావతిలో క్వాంటమ్ వ్యాలీ**

ఆ రోజుల్లో ఐఐటీలో ఒకశాతం కూడా అడ్మిషన్స్ వచ్చేవి కావు. విద్యాసంస్థల అధినేతలను పిలిచి ఐఐటీలో మనం నెంబర్ వన్‌గా ఉండాలని చెప్పాను. తర్వాత వచ్చిన మార్పులతో 20 శాతం సీట్లు మనవాళ్లే సాధిస్తున్నారు. బిట్స్ పిలానీలో 70 శాతం తెలుగువారే ఉండేవారు. ఇంతమంది ఎలా వస్తున్నారు, మార్కులు తారుమారు చేస్తున్నారేమోనని వాళ్ల సొంత వ్యవస్థతో పరీక్షలు నిర్వహించినా ఏమాత్రం తగ్గకుండా మనవాళ్లు ఎంపికయ్యారు. గతంలో సరైన టెక్నాలజీ ఉండేదికాదు. ఇప్పుడు టెక్నాలజీతో పాటు రియల్ టైం సమాచారం వచ్చింది. క్వాంటమ్ వ్యాలీ కూడా వచ్చేసింది. క్వాంటమ్ వ్యాలీ ఏంటనేది చాలా మందికి తెలీదు... ప్రస్తుతం పని చేస్తున్న కంప్యూటర్ల కంటే వెయ్యి రెట్లు వేగంగా పని చేయడమే క్వాంటమ్ వ్యాలీ. దీనిని అమరావతిలో ఏర్పాటు చేస్తున్నాం.

**ప్రధాని మోదీకి సంఘీభావంగా నిలబడాలి**

'మైండ్ సెట్ ఫిష్ట్ పుస్తకం ప్రతి ఒక్కరూ చదవాలి. మనం చేసే ఆలోచనలు, పాజిటివ్ ఆలోచనలు ఉన్నత స్థాయికి తీసుకొస్తాయి. నేను సీఎంగా ఉన్నసమయంలో చిరంజీవి కలిశారు. ఉమ్మడి రాష్ట్రంలో ప్రజల కోసం బ్లడ్ బ్యాంక్ పెడతాను.. స్థలం ఇవ్వాలని కోరారు. సినిమాల్లో ఉండి సామాజిక సేవ కోసం మంచి ఆలోచన చేసిన మొదటి వ్యక్తి చిరంజీవి. ప్రజల్ని, విద్యార్థులను మోటివేట్ చేయడం గొప్ప కార్యక్రమం. 11 ఏళ్లుగా దేశానికి మోదీ ప్రధానిగా ఉన్నారు. దేశంలో సుస్థిర ప్రభుత్వం ఏర్పాటైంది. భారతదేశం ప్రస్తుతం 5వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఉంది. భవిష్యత్‌లో మొదటి స్థానానికి చేరుకుంటుంది. పహల్గామ్‌లో ఉగ్రవాదులు దాడిచేసి 26 మందిని పొట్టనబెట్టుకున్నారు. దేశం సుస్థిరంగా ముందుకెళ్లే సమయంలో అస్థిర పరిస్థితులు సృష్టించాలని దాడులకు తెగబడ్డారు. దీన్ని ప్రతి భారతీయుడు ఖండించాలి. దేశంలో అరాచకాలు జరిగినప్పుడు కేంద్ర ప్రభుత్వానికి, ప్రధాని మోదీకి సంఘీభావాన్ని తెలియజేయాల్సిన బాధ్యత అందరిపై ఉంది... అని సీఎం చంద్రబాబు అన్నారు.

## పహల్గాం ఉగ్ర దాడి..
# హైదరాబాద్‌లో హైఅలర్ట్

హైదరాబాద్: పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో హైదరాబాద్ పోలీసులు హై అలర్ట్ ప్రకటించారు. నగరంలోని సున్నిత ప్రాంతాల్లో ప్రత్యేక నిఘా పెట్టారు. పాత బస్తీతో పాటు వివిధ ప్రాంతాలపై పోలీసులు నజర్ పెట్టారు. పర్యాటక ప్రాంతాల్లో తనిఖీలు ముమ్మరం చేశారు. నగరంలోని గతంలో టెర్రరిస్టుల దాడులకు గురైన ప్రాంతాలు సహా పలు ప్రాంతాల్లో భద్రతా సిబ్బందిని అప్రమత్తం చేశారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకుంటున్నారు. మరో వైపు, తిరుమలలో కూడా భద్రతను కట్టుదిట్టం చేశారు అధికారులు. పహల్గాంలో ఉగ్ర దాడి జరిగిన నేపథ్యంలో టీటీడీ.. తిరుమలలో సెక్యూరిటీని కట్టుదిట్టం చేసింది. తిరుమలలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా ముందస్తు చర్యలు తీసుకుంటున్నారు. పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో తిరుమలలో సెక్యూరిటీని పెంచారు. తిరుమల ఘాట్ రోడ్డులోని లింక్ రోడ్డు సమీపంలో వాహనాలను టీటీడీ విజిలెన్స్ అధికారులు తనిఖీ చేస్తున్నారు. ఈ క్రమంలో అనుమానం వచ్చిన వాహనాలను క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు. తిరుమలలో అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా ముందస్తు చర్యలు చేపట్టారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల కౌంటింగ్.. గెలుపు ఎవరిది?

హైదరాబాద్: నేడు హైదరాబాద్ జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నిక ఓట్ల లెక్కింపు జరగనుంది. ఉదయం 8 గంటలకు జీహెచ్ఎంసీ హెడ్ ఆఫీస్‌లో కౌంటింగ్ ప్రక్రియ ప్రారంభం కానుంది. ఇక, బుధవారం జరిగిన ఎన్నికల్లో 78.57 శాతం పోలింగ్ నమోదు అయ్యింది. మొత్తం 112 ఓట్లకు గాను పోలైన 88 ఓట్లు. స్థానిక ఎమ్మెల్సీ ఎన్నికల్లో 66 మంది కార్పొరేటర్లు, 22 మంది ఎక్స్ అఫీషియో సభ్యులు ఓటు హక్కును వినియోగించుకున్నారు. బీజేపీ, కాంగ్రెస్, ఎంఐఎం కార్పొరేటర్లు, ఎక్స్ అఫీషియా సభ్యులు పోలింగ్ లో పాల్గొన్నారు. కాగా, బీఆర్ఎస్ కార్పొరేటర్లు, ఎక్స్ అఫీషియో సభ్యులు ఓటింగ్‌కు దూరంగా ఉన్నారు. ఎన్నికల బరిలో కేవలం బీజేపీ, ఎంఐఎం మాత్రమే నిలిచాయి. ఎంఐఎం నుంచి మీర్జా రియాజ్‌ఉల్ హాసన్, బీజేపీ నుంచి గౌతమ్ రావు పోటీ చేశారు. ఇక, ఈ ఎన్నికల్లో గెలుపై ఎంఐఎం ధీమాగా ఉంది. బీజేపీ మాత్రం క్రాస్ ఓటింగ్‌పై ఆశలు పెట్టుకుంది. ఎన్నికల్లో ఇద్దరే అభ్యర్థులు బరిలో ఉండటం.. పోల్ అయ్యింది 88 ఓట్లే కావడంతో రెండు గంటల్లోనే ఫలితం వెలువడే అవకాశం ఉంది.



# నేడు కశ్మీర్‌కు రాహుల్

న్యూఢిల్లీ: కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ శుక్రవారం జమ్మూకశ్మీర్ వెళ్లనున్నారు. పహల్గాం ఉగ్ర దాడి బాధితులను ఆయన పరామర్శించనున్నారు. అనంతనాగ్ వైద్య కళాశాలలో చికిత్స పొందుతున్న బాధితులతో రాహుల్ మాట్లాడతారని కాంగ్రెస్ వర్గాలు వెల్లడించాయి. అమెరికా పర్యటనను అర్ధంతరంగా ముగించుకుని తిరిగి వచ్చిన రాహుల్ గురువారం సీడబ్ల్యూసీ భేటీలో పాల్గొన్నారని తెలిపాయి. అనంతరం అఖిల పక్ష సమావేశంలోనూ ఆయన పాలుపంచుకున్నారు.

**సీడబ్ల్యూసీ తీర్మానం.. మృతులకు ఘన నివాళి**

ఇదిలా ఉండగా.. జమ్ముకశ్మీర్‌లోని పహల్గాంలో జరిగిన ఉగ్ర దాడి ముమ్మాటికీ భావోద్వేగాలను రెచ్చగొట్టే చర్యేనని కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ (సీడబ్ల్యూసీ) ప్రకటించింది. ఈ దారుణ ఘటనను తీవ్రంగా ఖండించింది. ఈ ఘటనకు పాకిస్తానే సూత్రధారి. ఈ ఉగ్రవాద చర్య మన గణతంత్ర విలువలపై ప్రత్యక్ష దాడి. దేశవ్యాప్తంగా భావోద్వేగాలను రెచ్చగొట్టడానికి హిందువులను ఉద్దేశపూర్వకంగా లక్ష్యంగా చేసుకుంది. ఇటు వంటి తీవ్రమైన రెచ్చగొట్టే చర్యలను, సీమాంతర ఉగ్రవాదా న్ని సమష్టిగా, దృఢసంకల్పంతో ఎదుర్కోవాలని పునరుద్ఘాటిస్తున్నాం అంటూ సీడబ్ల్యూసీ పేర్కొంది.

**నిఘా వైఫల్యాలపై విశ్లేషణ అవసరం..**

ప్రభుత్వ నిఘా వైఫల్యాన్ని ఈ సందర్భంగా సీడబ్ల్యూసీ ఎత్తి చూపింది. 'పహల్గాం మూడంచెల భద్రతా వ్యవస్థ కలిగి ఉండే శత్రుదుర్భేధ్యమైన అత్యంత భద్రత కలిగిన ప్రాంతం. కేంద్ర హోం శాఖ పరిధిలోని ఒక కేంద్రపాలిత ప్రాంతం. అలాంటి ప్రాంతంలో ఇంతటి తీవ్ర దాడి చోటుచేసుకుంది. ఈ సమయంలో నిఘా వైఫల్యాలు, భద్రతా లోపాలపై సమగ్ర విశ్లేషణ చేపట్టాల్సిన అవసరం విస్తృత ప్రజా ప్రయోజనాల దృష్ట్యా ఎంతో అవస రం. బాధిత కుటుంబాలకు నిజంగా న్యా యం జరిగే ఏకైక మార్గం ఇదే' అని సీడబ్ల్యూసీ పేర్కొంది. అలాగే, లక్షలాది మంది పాల్గొనే అమర్‌నాథ్ యాత్రకు పటిష్టమైన భద్రత ఏర్పాటు చేయాలి. పర్యాటకంపై ఆధారపడ్డ కశ్మీర్ ప్రజల జీవనోపాధిని కాపాడాలి' అని కేంద్రానికి సూచించింది.

**రాజకీయ ప్రయోజనాలొద్దు..**

ప్రజల్లో విభజన బీజాలు నాటేందుకు పహల్గాం దాడిని బీజేపీ అధికారిక, అనుకూల సోషల్ మీడియా వేదికలు వాడుకోవడం దారుణమని సీడబ్ల్యూసీ తెలిపింది. కాగా, పహల్గాం దాడిలో అసువులు బాసిన వారికి నివాళులర్పించేందుకు శుక్రవారం పార్టీ శ్రేణులు అన్ని రాష్ట్రాలు, జిల్లాల్లో క్యాండిల్‌మార్చ్ నిర్వహిస్తాయని అనంతరం కేసీ వేణుగోపాల్ ప్రకటించారు.

# ఆ దిశగానే భారత్ సమ్మిట్: డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

హైదరాబాద్: తెలంగాణ రాష్ట్రంలో నిర్వహించబోయే భారత్ సమ్మిట్ లో వంద దేశాలకు సంబంధించిన 450 ప్రతినిధులు పాల్గొంటున్నారని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క్ స్పష్టం చేశారు. భారతదేశం అలీనోద్యమం తీసుకొని ప్రపంచానికి నాయకత్వం వహిస్తుందని, ఆ దిశగానే సమ్మిట్ నిర్వహిస్తున్నామన్నారు భట్టి విక్రమార్క. ఈరోజు(గురువారం) హెచ్ఐసీసీ నుంచి మాట్లాడిన భట్టి విక్రమార్క.. ' రాహుల్ గాంధీ ఆలోచన మేరకు ఈ సమ్మిట్ నిర్వహిస్తున్నాం. ఉదయం గం. 7.30ని.ల నుంచి గం.10.30 ని.ల వరకూ ఎన్ఆర్జీసీ పథకం ఫీల్డ్ విజిటింగ్ చేస్తాం. తెలంగాణ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమం వివరిస్తాం. 2:45 నుంచి 4 గంటల వరకు తెలంగాణ ప్రభుత్వం భవిష్యత్ కోసం ఏం చేస్తుందనేది వివరిస్తాం. వివిధ దేశాల మధ్య యుద్ధాలు జరుగుతున్న సమయంలో శాంతిని నింపేందుకు ఈ సమ్మిట్ ఉపయోగపడుతుంది. శనివారం సాయంత్రం ఇందిర మహిళ శక్తి బజార్ శిల్పకళ వేదిక సందర్శిస్తాం. పెహల్గామ్ ఉగ్రదాడి దురదృష్టకర సంఘటన. ఈ ప్రాంతాన్ని రేపు రాహుల్ గాంధీ సందర్శిస్తారు. అనంతరం భారత్ సమ్మిట్ కి రాహుల్ గాంధీ హాజరు అవుతారు. అహింస, సత్యాగ్రహ పద్ధతి ప్రపంచం పాటించాలని కోరుకుంటున్నాం. భారత్ సమ్మిట్ ద్వారా వివిధ దేశాల ప్రతినిధులు తెలంగాణకి వస్తారు. తెలంగాణలో పెట్టుబడులు పెట్టేందుకు ఉన్న వనరుల వివరిస్తాం. న్యాయం అన్ని వర్గాలకు దక్కాలనేది కాంగ్రెస్ మూల సిద్ధాంతాలు. మా ప్రభుత్వం ద్వారా ప్రపంచానికి ఈ మూల సిద్ధాంతం తెలియజేస్తాం. ప్రగతిశీల భావజాలం ఉన్న, న్యాయ సిద్ధాంతం ఉన్న పార్టీలను ఈ సమ్మిట్ కి ఆహ్వానిస్తాం' అని భట్టి పేర్కొన్నారు. భారత్ ఫౌండేషన్ సహకారంలో ఈ నెల 25, 26వ తేదీల్లో హైదరాబాద్ ఇంటర్నేషనల్ కన్వెన్షన్ సెంటర్(హెచ్ఐసీసీ)లో భారత్ సమ్మిట్ 2025 నిర్వహణకు రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాట్లు చేసింది.

# పంజాగుట్ట కేసులో మాజీ ఎమ్మెల్యే షకీల్ అరెస్ట్



హైదరాబాద్: పంజాగుట్ట కేసులో మాజీ ఎమ్మెల్యే షకీల్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు. ఆయనను అదుపులోకి తీసుకున్న పంజాగుట్ట పోలీసులు.. కోర్టులో హాజరు పరిచారు. కాగా, అనారోగ్య కారణాలు చూపెట్టడంతో షకీల్‌కి కోర్టు బెయిల్ మంజూరు చేసింది. ముఖ్యంగా ప్రజాభవన్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదం కేసులో.. సాక్ష్యాలు తారుమారు చేసి తన కొడుకును రక్షించేందుకు ఆయన ప్రయత్నించారనే అభియోగాలు ప్రధానంగా ఉన్నాయి. 2023 డిసెంబర్ 23వ తేదీ రాత్రి అతివేగంగా దూసుకొచ్చిన కారు అక్కడి ట్రాఫిక్ బారికేడ్లను ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో ఎవరికీ ఏం కాలేదు. అయితే ఘటనపై కేసు నమోదు చేసుకున్న పంజాగుట్ట పోలీసులు అబ్దుల్ ఆసిఫ్ అనే వ్యక్తిపై కేసు నమోదు చేశారు. అయితే సీసీ కెమెరా ఫుటేజీలో అసలు సంగతి బయటపడింది. బోధన్ మాజీ ఎమ్మెల్యే షకీల్ కుమారుడు సాహిల్ కారును నడపగా.. అతన్ని తప్పించేందుకు షకీల్ తన ఇంటి పని మనిషి ఆసిఫ్‌పై కేసు నమోదు చేయించారు. దీంతో సాహిల్‌ను ఈ కేసులో ప్రధాన నిందితుడిగా పోలీసులు మార్చారు. అటుపై పరారీలో ఉన్న సాహిల్ కోసం పోలీసులు లుకౌట్ నోటీసులు జారీ చేశారు. ఈ మొత్తం వ్యవహారంలో నిర్లక్ష్యంగా వ్యవహరించినందుకు పంజాగుట్ట ఇన్‌స్పెక్టర్ దుర్గారావు పై సస్పెన్షన్ వేటు పడింది కూడా.

## ప్రపంచానికి మోడల్‌గా
# తెలంగాణను చూపుతాం

ప్రజలకు అందుతున్న సంక్షేమాన్ని ప్రపంచానికి తెలియజేస్తామన్నారు. అనంతరం భారత్ సమ్మిట్ ఏర్పాట్లను టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్, ఏఐసీసీ ఇన్‌చార్జి మీనాక్షీ నటరాజన్, డిప్యూటి సీఎం భట్టి, మంత్రి ఉత్తమ్, ఏఐసీసీ కార్యదర్శి విశ్వనాథ్ తదితరులు సమీక్షించారు.

**డెలివరింగ్ గ్లోబల్ జస్టిస్ ఇతివృత్తంతో..**

భారత జాతీయ కాంగ్రెస్ 140వ వార్షికోత్సవం, అలీనోద్యమానికి ఆధారమైన 1955 నాటి బండుంగ్ సదస్సు జరిగి 70 ఏళ్లు పూర్తయిన సందర్భంగా డెలివరింగ్ గ్లోబల్ జస్టిస్ ఇతివృత్తంతో రాష్ట్ర ప్రభుత్వం ఈ సదస్సు నిర్వహిస్తోంది. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ 'న్యాయ్'ఆలోచన ఆధారంగా ఇది రూపొందింది. భారతీయ విలువలతో కూడిన న్యాయమైన, ఉదారవాద ప్రపంచ వ్యవస్థను నిర్మించే లక్ష్యంతో సదస్సు నిర్వహిస్తున్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, ఐటీ మంత్రి శ్రీధర్‌బాబు తొలిరోజు సదస్సులో స్వాగతోపన్యాసం చేయనుండగా రాహుల్ గాంధీ, ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే కీలక ప్రసంగాలు చేయనున్నారు. అనంతరం 'హైదరాబాద్ డిక్లరేషన్'ను ప్రకటిస్తారు. సదస్సు ముగింపు సమావేశంలో ప్రియాంక గాంధీ, కె.సి.వేణుగోపాల్ ప్రసంగించనున్నారు.

# 'భూదాన్'పై సీబీఐ విచారణ!

ఉన్నతాధికారులని, వారిపై ఆరోపణలు కూడా అంతే తీవ్రంగా ఉన్నాయని వ్యాఖ్యానించింది. తీర్పు వెలువడే వరకు రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం నాగారం గ్రామంలోని సర్వే నంబర్లు 181, 182, 194, 195లోని భూములను నిషేధిత జాబితాలో చేర్చాలని అధికారులకు స్పష్టం చేసింది. తమ ముందున్న పిటిషన్‌పై నిర్ణయం తీసుకునే అధికారాన్ని రాజ్యాంగం కల్పించిందని, ఆ మేరకు ఆర్టికల్ 226ను వినియోగించుకుని ఈ ఆదేశాలు ఇస్తున్నామని తేల్చిచెప్పింది. తదుపరి ఆదేశాలు జారీ చేసే వరకు ఆ భూములను విక్రయించడం, బదిలీ చేయడం సహా ఎలాంటి చర్యలు చేపట్టవద్దని ప్రతివాదులకు స్పష్టంచేసింది. అదీగాక, ఆరోపణల తీవ్రత దృష్ట్యా పిటిషన్ ఉపసంహరించుకునే అవకాశాన్ని పిటిషనర్‌కు ఇవ్వడం లేదని పేర్కొంది. ఒకవేళ పిటిషనర్ ఉపసంహరించుకోవాలని భావించినా అనుమతించవద్దని రిజిస్ట్రీని ఆదేశించింది. కౌంటర్ దాఖలు చేయాలని ప్రతివాదులను ఆదేశిస్తూ.. తదుపరి విచారణను వేసవి సెలవుల తర్వాతకు వాయిదా వేసింది. భూకబ్జాలో 26 మంది ఉన్నతాధికారులు: రంగా రెడ్డి జిల్లా మహేశ్వరం మండలం నాగారంలో భూ కబ్జాలపై ఫిబ్రవరి 16న, మార్చి 8న అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదంటూ అంబర్‌పేట్‌కు చెందిన బిర్లా మహేశ్ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు.

## అందుకే
# మేడిగడ్డ బరాజ్ కుంగింది

సంబంధించిన అంశాల్లో లోపాలున్నట్టు నిర్ధారించింది. నిర్మాణ లోపాలకు తోడుగా బరాజ్ కింద బుంగలు ఏర్పడి ఇసుక కొట్టుకుపోవడం, దిగువ ప్రాంతంలోని అప్రాన్ సీసీ బ్లాకులు కొట్టుకుపోవడంతో 7వ బ్లాక్ కుంగిపోయి బరాజ్ పూర్తిగా నిరుపయోగంగా మారిందని కమిటీ స్పష్టం చేసింది. బరాజ్‌లోని ఇతర బ్లాకుల్లో సైతం ఇలాంటి లోపాలే ఉండవచ్చని అంచనా వేసింది. మేడిగడ్డ తరహాలోనే అన్నారం, సుందిళ్ల బరాజ్‌ల డిజైన్లు, నిర్మాణంలో లోపాలుండటం, సమస్యలు ఉత్పన్నం కావడంతో అవి కూడా దుర్బల స్థితిలో ఉన్నాయని తెలిపింది. ఈ నేపథ్యంలో మూడు బరాజ్‌లపై అన్ని కోణాల్లో సమగ్ర అధ్యయనం జరపాలని సిఫారసు చేసింది. బరాజ్‌లపై జరిపే పరీక్షలు, పరిశోధనల ఆధారంగా వాటి పునరుద్ధరణకు ప్రణాళికలు, డిజైన్లను రూపొందించి అమలు చేయాలని కోరింది. ఎన్డీఎస్‌ఏ తుది నివేదికను రెండు నెలల కిందే కేంద్రానికి సమర్పించగా, గురువారం మీడియాకి అందింది.

**నివేదికలోని ముఖ్యాంశాలు..**

ఎలాంటి సైట్ ఇన్వెస్టిగేషన్లు నిర్వహించకుండానే అన్నారం, సుందిళ్ల బరాజ్‌ల లోకేషన్లు మార్చాలని హైపవర్ కమిటీ నిర్ణయం తీసుకుందని నిపుణుల కమిటీ తప్పుబట్టింది. మేడిగడ్డ బరాజ్ డిజైన్ల తయారీ, నిర్మాణం కోసం నిర్వహించిన జియోటెక్నికల్ పరీక్షలు.. పునాదుల కింద భూగర్భంలోని వైవిధ్యాన్ని తెలుసుకోవడానికి ఏ మాత్రం సరిపోవు. బరాజ్ 7వ బ్లాక్ కుంగడానికి కారణాలను విశ్లేషించడానికి 22 బోర్ రంధ్రాలు చేసి జియోటెక్నికల్ పరీక్షలను నిర్వహించాలని ఎన్డీఎస్‌ఏ ప్రతిపాదించగా, కేవలం 9 రంధ్రాలు చేసి పరీక్షలు చేశారు. దీంతో కమిటీకి అవసరమైన సమాచారం ఈ పరీక్షల ద్వారా లభించలేదు. ఎన్డీఎస్‌ఏ నిపుణుల కమిటీ మూడు బరాజ్‌లను సందర్శించి చూడగా మూడింటిలోనూ గణనీయమైన రీతిలో నిర్మాణ లోపాలు కనిపించాయి. అన్నారం, సుందిళ్ల బరాజ్‌లలో సైతం బుంగలు ఏర్పడి సీపేజీ జరిగింది. బరాజ్‌లకి మరింత నష్టం జరగకుండా గత వర్షాకాలానికి ముందు తీసుకోవాల్సిన అత్యవసర చర్యలతోపాటు వైఫల్యాలను నిర్ధారించడానికి జియోఫిజికల్, జియోటెక్నికల్ పరీక్షలు నిర్వహించాలని కమిటీ సిఫారసు చేయగా, వాటిని తగిన రీతిలో చేయడంలో నీటిపారుదల శాఖ విఫలమైంది. అధ్యయన పరీక్షలకు ముందే మేడిగడ్డ బరాజ్ పునాదులకు బోర్‌హోల్ రంధ్రాలు చేసి గ్రౌటింగ్‌తో బుంగలను మూసివేయడంతో వైఫల్యానికి కారణాలు తెలిపే సాక్ష్యాధారాలకు నష్టం జరిగింది.

**మేడిగడ్డ 7వ బ్లాక్ తొలగించాలి**

మేడిగడ్డ బరాజ్‌లో కుంగిపోయిన 7వ బ్లాక్‌ను పక్కనే ఉన్న ఇతర బ్లాకులకు నష్టం జరగకుండా అత్యంత జాగ్రత్తగా తొలగించాలని ఎన్డీఎస్‌ఏ నిపుణుల కమిటీ సిఫారసు చేసింది. సాధ్యం కాని పక్షంలో 7వ బ్లాకు స్థిరంగా ఉండేలా పటిష్టపరచాలని సూచించింది. రెండింటిలో ఏ నిర్ణయం తీసుకున్నా పక్కన ఉన్న ఇతర బ్లాకులకు నష్టం జరగకుండా చూడాలని చెప్పింది.

# మే 20న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి...






## కార్మిక సంఘాల జిల్లా సదస్సు తీర్మానం

**వార్తా మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి ఏప్రిల్ 24:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆల్ ట్రేడ్ యూనియన్స్ ఆధ్వర్యంలో మే 20 న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం కోరుతూ సిఐటియు కార్యాలయం,భువనగిరిలో జాతీయ, రాష్ట్ర కార్మిక సంఘాల జిల్లా సదస్సు జరిగింది. ఈ సదస్సులో బి.ఆర్.టి.యు జిల్లా అధ్యక్షుడు ఢిల్లీ మాధవరెడ్డి అధ్యక్షతన జరిగింది.ముఖ్యఅతిథిగా సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి కూరపాటి రమేష్ ,జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం ఏఐటీయూసి రాష్ట్ర కార్యదర్శి యండి ఇమ్రాన్ టి యన్ టి యు సి రాష్ట్ర నాయకులు రేగు బాలనర్సింహలు పాల్గొని మాట్లాడుతూ కేంద్రంలోమూడో సారీ అధికారంలోకి వచ్చిన బిజెపి నాయకత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను అనుసరిస్తూ కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా పనిచేస్తున్నదని విమర్శించారు.కార్మిక వర్గ సమరశీల పోరాటాల ద్వారా 100 సంవత్సరాల్లో సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దు చేస్తూ నాలుగు లేబర్ కోడ్లను ముందుకు తీసుకొచ్చి కార్మికులను కట్టు ఆధునిక బానిసత్వంలోకి నెట్టే కుట్ర చేస్తున్నారని దుయ్యబట్టారు. కార్మిక హక్కుల సంక్షేమాన్ని విస్మరించి 2025 -26 బడ్జెట్లో కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా కేటాయింపులు చేసిందని నేటికి 16 లక్షల 35 వేల కోట్లు రాయితీలు ఇచ్చారని సామాజిక సంక్షేమానికి కోతలు పెట్టిందని విమర్శించారు.ఉపాధి నిరుద్యోగము అధిక ధరలు ఆకలి అసమానులతో ఆరోగ్య రక్షణ లాంటి ప్రాథమిక సమస్యలను పట్టించుకోకుండా ఈ సమస్యలను మరింత తీవ్ర రూపం దాల్చే విధంగా ఆర్థిక విధానాలను విచక్షణ రహితంగా అమలు చేస్తుందన్నారు కేంద్ర బిజెపి ప్రభుత్వం కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలు వెనుక కొట్టేందుకు భారత రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కులను రక్షించుకునేందుకు కేంద్ర కార్మిక సంఘాలు స్వతంత్ర ఫెడరేషన్లు అసోసియేషన్లు కలిసి మే 20న దేశవ్యాప్త సమ్మెకు పిలుపునిచ్చాయని తెలియజేశారు. జిల్లాలోసంఘటిత, అసంఘటిత,ప్రభుత్వ రంగ సంస్థల్లో పనిచేస్తున్న కార్మికులు ,ఉద్యోగులందరూ మే 20 న జరిగే సమ్మెను జయప్రదం చేయాలని ఈ సదస్సులో కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు.ఈ సదస్సుకు సిఐటియు జిల్లా అధ్యక్షులు దాసరి పాండు,ఏఐటీసీయు జిల్లా అధ్యక్షులు గోరేటి రాములు,టి యన్ టి యు సి రాష్ట్ర నాయకులు రేగు బాలనర్సింహ లు అధ్యక్షత వహించారు.ఈ సదస్సులో సిఐటియు జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం,జిల్లా సహాయ కార్యదర్శి మాయ కృష్ణ,గణపతిరెడ్డి,పొట్ట యాదమ్మ ,పోతరాజు జహంగీర్ ,మంచాల మధు ,చెక్క రమేష్ ,శ్రీనివాస్ రెడ్డి , దేవేందర్ రెడ్డి, ఏఐటీయూసీ జిల్లా సహాయకార్యదర్శి గన్నెబోయిన వెంకటేష్,జిల్లా నాయకులు శ్యామల శోభన్ బాబు,పబ్బాల శ్రీరాములు, బి. ఆర్. టి.యు. జిల్లా నాయకులు సట్ట విజయ్ , కుక్క నరేష్ , మైలారం వెంకటేష్ , లారీ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి బాతరాజు లింగస్వామి,ఐ యన్ టి యు సి నాయకులు మంత్రి నరసింహ, పెంట సత్యనారాయణ, కోట ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు...



## సిమెంట్ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

**నాచారం, ఏప్రిల్ 24 ( వార్త మిర్రర్ ) :** నాచారం డివిజన్ లో 70 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించనున్న సిమెంట్ రోడ్డు నిర్మాణ పనులకు ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్ తో కలిసి శంకు స్థాపన చేశారు. నాచారంలోని పాత గ్రామంలో ఇది వరకు 54 లక్షల రూపాయలతో సిమెంటు రోడ్డు నిర్మాణాలు చేపట్టడం జరిగింది. మిగిలిన సిమెంట్ రోడ్డు నిర్మాణానికి ఈ రోజు 50 లక్షల రూపాయలు మంజూరు చేయించడం అయినది. అలాగే రవీంద్ర నగర్ సాయిబాబా గుడి కమాన్ నుండి సుమారు 200 మీటర్ల మేర పాడైన రోడ్డు స్థానంలో 20 లక్షల రూపాయలతో నూతన సిమెంట్ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఇంజనీర్ బాలకృష్ణ, అసిస్టెంట్ ఇంజనీర్ కీర్తి, వర్క్ ఇన్స్పెక్టర్ విజయ్ కుమార్ కాలనీ వాసులు బారాస పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# జమ్మూ కాశ్మీర్ పహల్గాంలో ఉగ్రమూకల దాడిని ఖండిస్తున్నాము...







## ముస్లిం,మైనారిటీ,సోదరులు, ఆధ్వర్యంలో క్యాండిల్ ర్యాలీ..

**వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి ఏప్రిల్ 24:** జమ్మూ కాశ్మీర్ పహల్గాంలో ఉగ్రమూకల దాడిని ఖండిస్తూ శుక్రవారం చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని బంగారు గడ్డ నుండి క్యాండిల్ తో ర్యాలీగా వస్తూ నిరసన వ్యక్తం చేశారు. ముస్లిం,మైనారిటీ సోదరులు.అమరులకు మద్దతుగా పలు నినాదాలు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జమ్మూ కాశ్మీర్ పహల్గామ్లో ఉగ్రవాదుల దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాము. అని అన్నారు. టెర్రరిస్టుల దాడిలో మృతిచెందిన పౌరులకు నివాళులు అర్పించి, రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ ఉగ్రవాదం దేశ ప్రగతికి విఘాతమని, సార్వభౌమాధికారాన్ని, ప్రగతిని, మానవ హక్కులను హరిస్తుందని ఈ సందర్భంగా అసోసియేషన్ సభ్యులు అన్నారు. నిజానికి ఉగ్రవాదానికి వ్యతిరేకంగా దేశ ప్రజలందరూ పోరాడాలని పిలుపునిచ్చారు. గతంలో దేశంలో టెర్రరిస్ట్ దాడుల వలన ప్రజలు అమాయకులు, మృత్యువాత పడ్డారని, పాలకులు ఈ దాడులను అరికట్టాలని, అన్నారు. కాశ్మీర్ లోని పహల్గాం వద్ద టెర్రరిస్టుల దాడి వలన 26 మంది మృత్యువాత పడ్డారని, మరో 12 మంది తీవ్రంగా గాయపడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలోని బార్డర్లో సహారాకాస్తున్నటువంటి భారత సైన్యానికి కావలసిన ఆధునిక ఆయుధాలను, సరఫరా చేయటంలో అవసరమైనన్ని సైనిక పోస్టులను భర్తీ చేయడంలో వారికి కావలసినటు వంటి వసతులను ఏర్పాటు చేయటంలో కేంద్ర ప్రభుత్వాలు ఎందుకు నిర్లక్ష్యం వహిస్తున్నాయని ప్రశ్నించారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ బాబా షరీఫ్, షాదీఖానా చైర్మన్ కరీం, వహీద్, భాయ్, కమురు, చాంద్ పాషా, అజ్జు, సయ్యద్ ఖదీర్, ఖదీర్ షేక్, ఇమామ్ కమ్రుద్దీన్, ఖలీల్, రహీం, సయ్యద్ అలీ, సమీర్, హర్షద్, తదితర మైనారిటీ నాయకులు పాల్గొన్నారు...




## బండెనుక బండి కట్టి 16 బండ్లు కట్టి పోదాం పద కేసీఆర్ సభకు.!

### డాక్టర్ గాదర్ కిషోర్ కుమార్ ఎడ్ల బండ్ల ప్రదర్శన.!

**యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి :** బిఆర్ఎస్ రజతోత్సవ సభలో విజయవంతం చేయాలని, సభలో చరిత్రలో నిలిచిపోయే రోజుగా నిలుపుదామంటూ ఎడ్లబండ్లపై వినూత్న ప్రచారానికి శ్రీకారం చుట్టిన మాజీ తుంగతుర్తి ఎమ్మెల్యే డాక్టర్ గాదరి కిషోర్ కుమార్, రాష్ట్రం ఏర్పడిన తర్వాత తెలంగాణ పునర్ నిర్మాణంలో భాగంగా టిఆర్ఎస్, బిఆర్ఎస్ గా ఆవిర్భవించిందన్నారు. ప్రతి గడపకు సంక్షేమ పథకాలు అందించాలనే లక్ష్యంతో అనేక విప్లవాత్మకమైన మార్పుల ను తీసుకొచ్చిందని. రైతులకు, బడుగు బలహీన వర్గాలకు, దళితులకు ఎన్నో పథకాలు ప్రవేశపెట్టిందన్నారు. దేశంలోనే తెలంగాణను అగ్రగామి రాష్ట్రంగా నిలిపిన ఘనత కేసీఆర్ అన్నారు. ఎల్కతుర్తిలో ఈనెల 27న జరగనున్న రజతోత్సవ సభను కేసీఆర్ తెలంగాణ ప్రజలకు భవిష్యత్తు గురించి దిశా నిర్దేశం చేనున్నారని తెలిపారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా నుంచి బిఆర్ఎస్ శ్రేణులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు

# మహిళ ఉపాధ్యాయురాలికి పాఠశాలలో మానసిక వేధింపులు

## రెండు సార్లు వ్రాతపూర్వకంగా ఫిర్యాదు చేసిన పట్టించుకొని ప్రిన్సిపాల్




**పీ. ఏ.పల్లి ఏప్రిల్ 24 వార్త మిర్రర్ :** మహిళలకు సముచిత గౌరవం ఇవ్వాల్సిన అవసరం ఉన్నప్పటికీ విద్యాబుద్ధులు చెప్పే ఉపాధ్యాయురాలికి మానసిక వేధింపులు తప్పడం లేదు. ఇలాంటి సంఘటన పీఏ పల్లి మండలం పుట్టంగండి డి ఏ వి పాఠశాలలో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. పుట్టంగండి డిఏవి పాఠశాలలో మహిళా ఉపాధ్యాయురాలుగా పనిచేస్తున్న మహిళలపై అదే పాఠశాలలో పీడీగా విధులు నిర్వహిస్తున్న మహిళ పీడీ భర్త ఉపాధ్యాయురాలుగా విధులు నిర్వహిస్తున్న ఆమెపై మానసికంగా వేధిస్తూ, అసభ్యకరమైన పదజాలంతో ఎద్దేవా చేస్తూ ఉన్నాడని ఆ పాఠశాల ప్రిన్సిపాల్ కు సమాచారం తెలిపినప్పటికీ ఆ ప్రిన్సిపల్ అతనిపై ఎటువంటి చర్యలు తీసుకోకుండా కనీసం మందలించకుండా ఉండడంతో ఆ మహిళా ఉపాధ్యాయురాలు వ్రాతపూర్వకంగా రెండుసార్లు ఫిర్యాదు చేసినప్పటికీ కూడా ఆ పాఠశాల ప్రిన్సిపల్ వేధింపులకు గురిచేసిన వ్యక్తిపై చర్యలు తీసుకోకుండా ఫిర్యాదు చేసిన మహిళ ఉపాధ్యాయురాలపై ఆమెను ఈనెల 23న పాఠశాల నుండి రిలీవ్ చేసి పంపించారు. ఇదే విషయమై పత్రికా విలేకరులు ఆ పాఠశాలను సందర్శించి ప్రస్తుత ప్రిన్సిపాల్ ను కలవడానికి వెళ్లగా ఆ ప్రిన్సిపల్ పాఠశాలలో లేకపోవడంతో చరవాణి ద్వారా సమాచారాన్ని తీసుకునే ప్రయత్నం చేసినప్పటికీ ప్రిన్సిపాల్ స్పందించలేదు. ఇదే విషయమై వారి ఉన్నతాధికారులకు కూడా చరవాణి ద్వారా సంప్రదించినప్పటికీ పలుమార్లు వారు స్పందించి లేదు. ప్రస్తుతం పాఠశాలలో ఇన్చార్జి ప్రిన్సిపల్ గా ఉన్న వారిని వివరణ కోరగా మహిళ ఉపాధ్యాయురాలు పనిచేయాల్సిన 30 రోజులలో 23 రోజులు పని చేయించుకుని ఎలా రిమూవ్ చేస్తారని పత్రిక సోదరులు అడిగిన ప్రశ్నకు ఇన్చార్జి ప్రిన్సిపాల్ సమాధానం ఇస్తూ అలా రిలీవ్ చేసే అధికారాలు తమకున్నాయంటూ ఆయన తోసిపుచ్చారు.



## బార్ అసోసియేన్ కు నూతనంగా ఎన్నికైన సభ్యుల ప్రమాణ స్వీకార కార్యక్రమం

**మిర్యాలగూడ ఏప్రిల్ 24:- (వార్త మిర్రర్):** న్యాయవాదుల సంఘం(బార్ అసోసియేషన్) మిర్యాలగూడ కు జరిగిన ఎన్నికల్లో గెలుపొందిన అధ్యక్షులు నేతి సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి అలుగుబెల్లి భూపతిరెడ్డి, ఉపాధ్యక్షులు సుండి శ్రీనివాస్, కోశాధికారి గొడ్డటి సాయికుమార్ యాదవ్, కార్యవర్గం కోర్టు ప్రాంగణంలో ప్రమాణస్వీకారం చేశారు. అనంతరం జరిగిన సభలో తమ పర భేదములు చూడకుండా న్యాయవాదులు ఉంచిన బాధ్యతలను చిత్తశుద్ధితో నెరవేరుస్తామని ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి సుజయ్ కుమార్ సీనియర్, జూనియర్ న్యాయవాదులు, మహిళా న్యాయవాదులు పాల్గొన్నారు. పహాల్గం సంఘటనలో మరణించిన పర్యాటకులకు శ్రద్ధాంజలి ఘటించి మౌనం పాటించారు. సంఘటనకు వ్యతిరేకంగా సంతాప సూచకంగా ఎలాంటి సన్మాన కార్యక్రమాలు గాని శాలువాలు బొకేలు గాని స్వీకరించకూడదని అధ్యక్ష కార్యదర్శులు ముక్తకంఠంతో పేర్కొన్నారు. కార్యక్రమంలో గౌరు వెంకటేశ్వర్లు, లింగంపల్లి అంజయ్య, మాలి ఉమా శంకర్ రెడ్డి, గోదాల వెంకటరెడ్డి, మంద సైదులు, మువ్వ అరుణ్ కుమార్, రఘురామారావు, ఇబ్రహీం, గూడూరు శ్రీనివాసరావు, చంద్రశేఖర్రెడ్డి, పవన్ కుమార్, రెడ్డిపల్లి సైదులు, ఆర్.భాస్కర్, మట్టయ్య , పరమేష్ సిబ్బంది పాల్గొన్నారు.

# రంగారెడ్డి కోర్టు బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శిగా విజయం సాధించిన కార్తీక్ బాశెట్టిని సన్మానించిన న్యాయవాదులు

**ఎల్బీనగర్, 24 ఏప్రిల్:** రంగారెడ్డి కోర్టు బార్ అసోసియేషన్ ఎన్నికలలో ప్రధాన కార్యదర్శిగా అత్యధిక మెజారిటీతో గెలుపొందిన కార్తీక్ బాశెట్టి ని బార్ అసోసియేషన్ న్యాయవాదులు ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా కార్తీక్ మాట్లాడుతూ న్యాయవాద సంఘం అభివృద్ధికి కోసం శక్తి వంచన లేకుండా పనిచేస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు పైళ్ళ అరవింద్ రెడ్డి, రంగా ప్రవీణ్ కుమార్, కూన పరమేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.






## ఎన్.ఎన్ రెడ్డి టెక్స్ టైల్స్ మెయిన్స్ బోటిక్ ఃవారి శ్రీవారి చలివేంద్రం ప్రారంభం..

**శేరిలింగంపల్లి వార్త మిర్రర్ :** శేరిలింగంపల్లి బాపూనగర్ ఎన్.ఎన్.రెడ్డి టెక్స్టైల్స్ మెయిన్స్ బోటిక్ వారి ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం శ్రీవారి చలివేంద్రం కార్యక్రమం నిర్వహిస్తారు.ఈ చలివేంద్ర ప్రారంభోత్సవం కార్యక్రమానికి విచ్చేసిన బీసీ ఐక్య వేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ , ఎన్ ఎన్ రెడ్డి టెక్స్టైల్స్ ప్రోపరేటర్ కుశల్ సింహారెడ్డి వారి స్టాప్ మౌలానా నర్సింగ్ రావు , మరియు నేతాజీ నగర్ కాలనీవాసులు కె నరసింహా యాదవ్ బీసీ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు సాయన్న ముదిరాజ్ సూర్య చంద్ర రెడ్డి , ఎక్సైడ్ బ్యాటరీ సర్వర్ కపిల్ చిట్ఫండ్ గ్రూప్ ఆఫ్ మేనేజర్స్ యాదవ్ రెడ్డి మొర్రి సత్తయ్య, అశోక్, రమేష్, దేవేందర్, కృష్ణ, ఓంకార్, రాఘవేందర్, రాజ్ కుమార్, కిషన్, కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో బేరి రామచందర్ యాదవ్ గారు మాట్లాడుతూ ప్రాణకోటికి నీరే ఆధారం నీరు లేనిదే జీవం లేదు.మంటల మండుతున్న ఎండల్లో బాటసారులకు తాగునీరు అందిస్తున్నటువంటి కుశలసింహారెడ్డి కి అభినందనలు తెలిపారు. ప్రతి ఒక్కరూ దాన గుణం కలిగి ఉండాలి అని అన్నారు.ప్రతి యేటా ఈ కార్యక్రమం నిర్వహిస్తూ ఎంతో మంది దాహార్తిని తీరుస్తూ వారి నుంచి ఆశీస్సులు అందుకుంటూ ప్రతి సంవత్సరం ఈ కార్యక్రమం నిర్వహించాలని మీకు ఈ అద్భుత కార్యక్రమాన్ని నిర్వర్తిస్తున్నందుకుగాను ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను. సకల కోటి జీవులకు ఆహారం వేరు కావచ్చు కానీ దాహానికి మాత్రం నీరు కావాలి. అట్టి నీరును వృధా చేయకుండా కాపాడుకోవాల్సిన బాధ్యత మనదని అన్నారు.

## ఓపెన్ టెన్త్ పరీక్షల్లో పెద్ద ఎత్తున అక్రమాలు ఎంఇఓ కనుసన్నల్లోనే సమగ్ర విచారణ జరపాలి.

### బాధ్యులపై చర్యలు తీసుకోవాలి.

### ఎం సీపీఐయూ నాయకుల డిమాండ్.



**మిర్యాలగూడ ఏప్రిల్ 24:- (వార్త మిర్రర్)** మిర్యాలగూడ పట్టణంలోని నాలుగు కేంద్రాల్లో నిర్వహిస్తున్న ఓపెన్ టెన్త్, ఇంటర్ పరీక్షల్లో పెద్ద ఎత్తున అక్రమాలు.. అవకతవకలు జరుగుతున్నాయని ఎంసీపీఐయూ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వస్కుల మట్టయ్య, జిల్లా సహాయ కార్యదర్శి పోతుగంటి కాశీ లు ఆరోపించారు. ఈ మేరకు గురువారం సబ్ కలెక్టర్ కార్యాలయంలో వినతిపత్రం ఇచ్చిన వారు మీడియాతో మాట్లాడారు. మిర్యాలగూడ పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల, సెంటిమేరీ స్కూల్, ఐక్కల్ వాద, బాలికల ఉన్నత పాఠశాలలలో నిర్వహిస్తున్న ఓపెన్ టెన్త్, ఇంటర్ పరీక్షలు రాస్తున్న పేద విద్యార్థుల ఒక్కొక్కరి వద్ద నుంచి ఇరవై ఐదు వందల రూపాయల నుండి నాలుగు వేల రూపాయల వరకు అక్రమంగా డబ్బులు వసూలు చేస్తున్నారని ఆరోపించారు. అంతేగాక ఒకరి బదులు గా మరొకరితో పరీక్ష రాయిస్తూ వారి వద్ద నుంచి ఐదు నుంచి ఎనిమిది వేల రూపాయల వరకు వసూలు చేస్తున్నారని ఆరోపించారు. ముఖ్యంగా ఓపెన్ పరీక్షల దందాను మండల విద్యాధికారితో పాటు ఓ నలుగురు ప్రభుత్వ ఉపాధ్యాయులు నడిపిస్తున్నారని ఆరోపించారు.లక్షల రూపాయలు వసూలు చేసి వాటాలుగా పంచుకుంటున్నారని తెలిపారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్పందించి సదరు ప్రభుత్వ ఉపాధ్యాయులపై అక్రమార్కులతో చేతులు కలిపిన ఎంఈఓ బాలు నాయక్ పై క్షేత్రస్థాయిలో విచారణ చేసి వారిని సర్వీస్ నుంచి తొలగించాలని కోరారు.

## రెండున్నర దశాబ్దాలుగా ప్రజలతో పార్టీ మమేకం

### బి,ఆర్,ఎస్,తో హిమాలయాల స్థాయికి తెలంగాణ కీర్తి..

### బీఆర్ఎస్ రజతోత్సవ బహిరంగ సభ ను విజయవంతం చేయాలి...

### చౌటుప్పల్ మున్సిపాలిటీ వైస్ ప్రెసిడెంట్ తూర్పునూరి మల్లేష్ గౌడ్.

**వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి ఏప్రిల్ 24 :** ఉద్యమ పార్టీగా అవతరించి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన బీఆర్ఎస్ 25 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా నిర్వహిస్తున్న



రజతోత్సవ సభ కానీవినీ ఎరగని రీతిలో ఉంటుందని చరిత్రలో నిలిచిపోతుందని చౌటుప్పల్ మున్సిపాలిటీ వైస్ ప్రెసిడెంట్ తూర్పునూరి మల్లేష్ గౌడ్ అన్నారు. తనంతరం మాట్లాడుతూ ఈ నెల 27న పల్లెల్లో గులాబీ జెండాలు ఎగురవేయాలి. కదం తొక్కుతూ వరంగల్ లో జరిగే బీఆర్ఎస్ రజతోత్సవ సభ స్వచ్ఛందంగా ప్రజలు, పార్టీ శ్రేణులు, అభిమానులు, ప్రతి ఒక్కరూ తరలి రావాలని అన్నారు. అడ్డగోలు హామీలను ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయడం లేదన్నారు.16 నెలల కాంగ్రెస్ పాలనపై ప్రజలు పూర్తిగా విరక్తి చెందుతున్నారన్నారు.అన్ని రంగాల వారికి ఎలాంటి న్యాయం జరగక పోవడంతో కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజలకు నమ్మకం పోయిందన్నారు.మళ్లీ ముఖ్యమంత్రి గా కేసీఆర్ రావాలనే తెలంగాణలోని ప్రజలందరూ కోరుకుంటున్నారని చెప్పారు...

## నూతన గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న - పైళ్ళ శేఖర్ రెడ్డి-క్యామ మల్లేష్

**యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి :** బీబీనగర్ పట్టణంలో బిఆర్ఎస్ జిల్లా నాయకులు డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ సోదరుడు ర్యాకల బాల నరసింహ- రేవతి గార్ల నూతన గృహప్రవేశ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన భువనగిరి మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి, భువనగిరి పార్లమెంటు నియోజకవర్గ ఇన్చార్జి క్యామ మల్లేష్,నూతన గృహంలో ఏర్పాటు చేసిన పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ర్యాకల వారి కుటుంబ సభ్యులను ఆప్యాయంగా పలకరించారు.అనంతరం పైళ్ళ శేఖర్ రెడ్డిని, క్యామ మల్లేష్ ని సామాజికవేత్త,డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ ఘనంగా సన్మానించారు. ఈ నూతన గృహప్రవేశ కార్యక్రమానికి హాజరైన భువనగిరి మాజీ జెడ్పిటిసి సుబ్బరు బీరు మల్లయ్య, బీబీనగర్ మాజీ ఎంపీపీ ఎరుకల సుధాకర్, భువనగిరి బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు జనగాం పాండు, భువనగిరి మాజీ ఎంపీపీ కేశవపట్నం రమేష్, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ అబ్బగాని వెంకటేష్ గౌడ్, సుబ్బురు రమేష్, బిఆర్ఎస్ యువ నాయకులు బతక అశోక్ యాదవ్, పల్లెపాటి రవి తదితరులు నూతన గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్నారు

## శేరిలింగంపల్లి నియోజకవర్గ సమగ్ర,సంతులిత అభివృద్ధే నా ధ్యేయం

### పి.ఎ.సి చైర్మన్ ఆరెకపూడి గాంధీ



**శేరిలింగంపల్లి వార్త మిర్రర్ :** ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఆల్విన్ కాలనీ ఫేస్ 1, ఆల్విన్ కాలనీ ఫేస్ 2, తులసి నగర్, శ్రీ తులసి నగర్, కాకతీయ నగర్, చంద్రమ్మ బస్తి, పంచమి కాలనీ, ఉజ్జయిని మహంకాళి నగర్ కాలనీలలో రూ. 2 కోట్ల 8 లక్షల 50 వేల రూపాయల అంచనావ్యయం తో నూతనంగా చేపట్టబోయే సీసీ రోడ్ల నిర్మాణము పనులకు కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ తో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొని శంకుస్థాపన చేసిన పి.ఎ.సి చైర్మన్ ఆరెకపూడి గాంధీ ఈ సందర్భంగా పి.ఎ.సి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ ప్రజల సంక్షేమం మరియు శేరిలింగంపల్లి నియోజకవర్గం మరియు కాలనీ ల అభివృద్దే ధ్యేయంగా ప్రజల సౌకర్యార్థం 2 కోట్ల 8 లక్షల 50 వేల రూపాయల తో ఆల్విన్ కాలనీ ఫేస్ 1, ఆల్విన్ కాలనీ ఫేస్ 2, తులసి నగర్, శ్రీ తులసి నగర్, కాకతీయ నగర్, చంద్రమ్మ బస్తి, పంచమి కాలనీ, ఉజ్జయిని మహంకాళి నగర్ కాలనీల లో సీసీ రోడ్ల నిర్మాణం పనులకు శంకుస్థాపన చేసుకోవడం జరిగినది అని, సీసీ రోడ్ల పనులకు శంకుస్థాపన చేసుకోవడం చాలా సంతోషకరమైన విషయం అని, కాలనీ వాసులకు ఉపశమనం లభించింది అని, మౌళిక వసతుల కల్పనకు పెద్ద పీట వేస్తానని పి. ఎ. సి చైర్మన్ గాంధీ అన్నారు. సంక్షేమం మరియు అభివృద్ధికి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి మార్గదర్శకం లో శేరిలింగంపల్లి నియోకజకర్గంను అన్ని రంగాలలో అభివృద్ధి చేసి ఆదర్శవంతమైన ,అగ్రగామి నియోజకవర్గంగా తీర్చిదితానని పి.ఎ.సి చైర్మన్ గాంధీ తెలియచేసారు. అదేవిధంగా మౌలిక వసతుల కల్పనకు పెద్ద పీట వేస్తామని, సీసీ రోడ్లు వంటి అభివృద్ధి పనులను నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలని ,నాణ్యత విషయంలో ఎక్కడ రాజి పడకూడదని , ప్రజలకు ట్రాఫిక్ రహిత ,సుఖవంతమైన ,మెరుగైన రవాణా సౌకర్యం కొరకు శాయ శక్తుల కృషి చేస్తానని,అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తానని పి.ఎ.సి చైర్మన్ గాంధీ చెప్పడం జరిగినది. పనుల్లో జాప్యం లేకుండా త్వరిత గతిన పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని గాంధీ అధికారులను ఆదేశించడం జరిగినది , ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం కలిపిస్తామని ,ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా సుఖవంతమైన ప్రయాణానికి బాటలు వేస్తామని గాంధీ చెప్పడం జరిగినది. నియోజకవర్గ అభివృద్ధికి శాయశక్తులా కృషి చేస్తానని ,అన్నివేళలో ప్రజలకు అందుబాటులోకి ఉంటానని ,మెరుగైన ప్రజా జీవనానికి అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు తనవంతు కృషి చేస్తానని, ఆల్విన్ కాలనీ డివిజన్ మరియు శేరిలింగంపల్లి నియోజకవర్గాన్ని ఆదర్శవంతమైన నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానని గాంధీ పునరుద్ఘాటించారు.ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, కాలనీ వాసులు, కాలనీల అసోసియేషన్ సభ్యులు,మహిళలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## ఢిల్లీ పబ్లిక్ స్కూల్ కార్మికులకు అండగా ఉంటా - ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి





**నాచారం, ఏప్రిల్ 24 ( వార్త మిర్రర్ ) :** ఢిల్లీ పబ్లిక్ స్కూల్ కార్మికులకు అండగా ఉంటానని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి తెలిపారు. మల్లాపూర్ డివిజన్ లోని ఢిల్లీ పబ్లిక్ స్కూల్ స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ మొదటి వార్షికోత్సవ కార్యక్రమనికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ఢిల్లీ పబ్లిక్ స్కూల్లో పని చేసే నాన్ టీచింగ్ స్టాఫ్, డ్రైవర్లు, స్వీపర్లు, అటెండర్లు తదితర కార్మికులకు యాజమాన్యం తో మాట్లాడి మెరుగైన వేతన ఒప్పందం చేస్తామని, ఆరోగ్య



భీమా సౌకార్యం కల్పించడానికి కృషి చేస్తానని, అన్ని రకాల సమస్యలు పరిష్కరిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీనగర్ ఫాహాల్గామా ఉగ్రవాద దాడిని ఖండిస్తూ వనస్థలిపురం వాసవి శ్రీ నిలయం అసోసియేషన్ ఆధ్వర్యంలో క్యాండిల్ ర్యాలీ



**ఎల్బీనగర్,24 ఏప్రిల్:** వాసవీ శ్రీ నిలయం నివాసితులు ఫహల్గాం వద్ద టెర్రరిస్టుల అమానుష దాడిని ఖండిస్తూ వాసవీ శ్రీ నిలయంలో మరియు చుట్టు పక్కల కాలనీలలో క్యాండిల్ ర్యాలీ నిర్వహించారు. అనంతరము టెర్రరిస్టుల దాడిలో మృతిచెందిన పౌరులకు నివాళులు అర్పించి, రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో వాసవీ శ్రీ నిలయం సొసైటీ అధ్యక్షుడు కట్టా భరత్, డైరక్టర్లు తుంగతుర్తి సంజీవరావు, అలకొండ వెంకట్ రెడ్డి, విజయ, దోమ హర్షవర్ధన్ రెడ్డి, శ్రీకాంత్ కొత్త, పార్వతి, వాసవీ నివాసితులు బీపంగీ శంకర్, రచ్చ ఎల్లయ్య, కేశవ రావు, తాటికొండ శ్రీనివాస్, ఇంజమూరి రఘునందన్, కే. లక్ష్మీనరసింహ రావు, సోమిరెడ్డి చంద్ర శేఖర్ రెడ్డి, నర్సింహ ప్రసాద్, నాగిరెడ్డి, శ్రవణ్ కుమార్, లక్ష్మీనారాయణ, శ్రద్ధ, ఉమాదేవి, పద్మ, నాగరాజు, సతీష్ వనపర్తి, విశ్వ, శిల్ప, జితేందర్ రెడ్డి, ఉమా శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. ఈ ఉగ్రవాదం దేశ ప్రగతికి విఘాతమని, సార్వభౌమాధికారాన్ని, ప్రగతిని, మానవ హక్కులను హరిస్తుందని ఈ సందర్భంగా అసోసియేషన్ సభ్యులు అన్నారు. నిజానికి ఉగ్రవాదానికి వ్యతిరేకంగా దేశ ప్రజలందరూ పోరాడాలని పిలుపునిచ్చారు. గతంలో దేశంలో టెర్రరిస్ట్ దాడుల వలన ప్రజలు అమాయకులు, మృత్యువాత పడ్డారని, పాలకులు ఈ దాడులను అరికట్టాలని, అన్నారు. కాశ్మీర్ లోని పహల్గాం వద్ద టెర్రరిస్టుల దాడి వలన 26 మంది మృత్యువాత పడ్డారని, మరో 12 మంది తీవ్రంగా గాయపడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలోని బార్డర్లో సహారాకాస్తున్నటువంటి భారత సైన్యానికి కావలసిన ఆధునిక ఆయుధాలను, సరఫరా చేయటంలో అవసరమైనన్ని సైనిక పోస్టులను భర్తీ చేయడంలో వారికి కావలసినటు వంటి వసతులను ఏర్పాటు చేయటంలో కేంద్ర ప్రభుత్వాలు ఎందుకు నిర్లక్ష్యం వహిస్తున్నాయని ప్రశ్నించారు.

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన తహసీల్దార్



**వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఏప్రిల్ 24:** జగిత్యాల జిల్లా రాయికల్ మండలం అల్లీపూర్ లో రైతు ఉత్పత్తి దారుల కంపెనీ లిమిటెడ్ వారి ఆధ్వర్యంలో నడుస్తున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని గురువారం రాయికల్ తహసీల్దార్ ఖాయ్యుమ్ సందర్శించారు. ఈ సందర్బంగా తహసీల్దార్ రైతులతో మాట్లాడుతూ వరి ధాన్యం కొనుగోలులో ఎదురవుతున్నా ఇబ్బందుల గురించి అడిగి తెలుసుకున్నారు. మ్యాచర్ వచ్చిన ధాన్యం తూకం వేసి లారీలు మిల్లులకు త్వరగా పంపించాలని నిర్వాహకులను ఆదేశించారు. లారీల కొరత ఉంటె తమ దృష్టికి తేవాలని, లారీల కొరత లేకుండా చర్యలు తీసుకుంటానని తహసీల్దార్ ఖయ్యుమ్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం లో ఎఫ్ పి ఓ చైర్మన్ అత్తినేని శంకర్, డైరెక్టర్ లు కొండపలుకుల రత్నాకర్ రావు, తిరుమల శంకర్, అత్తినేని రాజన్న, ఎంబారి వెంకట్ రెడ్డి, పోరుగంట్ రాజలింగం, పుప్పాల రాజారెడ్డి, బొజ్జ దేవేందర్ రావు, సి ఈ ఓ రాకేష్, రాజేష్, మరియు రైతులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ తప్పుడు ఆరోపణకు క్షమాపణ చెప్పాలి.

## భారతీయ జనతా పార్టీ నాయకులు హెచ్చరిక




**కల్వకుర్తి ఏప్రిల్ 24 వార్త మిర్రర్ ప్రతినిధి:-** కల్వకుర్తి మండల బీజేపీ కార్యాలయం లో పత్రిక విలేకరులతో నాయకులు మాట్లాడుతూ రామగిరి లో శ్రీ సీత రామాంజనేయ స్వామి భూమి 546 ఎకరాల భూమి ఉన్నది. ఆ భూమిలో 70 శాతం గుట్ట ఉండడంతో ఆ గుట్ట పైన ప్రకృతి చెట్లు ఉన్నాయి. అ భూమిపై కొంతమంది చెట్లను తొలగించి మట్టిని ఇతర కార్యక్రమాలకు వాడుకుంటున్నారు. పెద్ద మొత్తంలో అక్కడి నుంచి మట్టి తరలిస్తున్నారని, బిజెపి పార్టీ మాజీ జాతీయ బీసీ కమిషన్ తల్లోజు ఆచారి దృష్టికి తీసుకెళ్లారు. ఆయన వెంటనే అక్కడ వెళ్లి పరిశీలించి ఇది చాలా అక్రమం మట్టిని తరలించడమే కాకుండా భూమిని కూడా ఆక్రమించే పరిస్థితి ఏర్పడుతుంది.దీన్ని వెంటనే నిలిపివేయాలని స్థానిక తహసిల్దార్ కు,సిఐ నాగార్జునకు,ఆర్డీవోకు, వినతిపత్రం ఇస్తూ కలెక్టర్ కు కూడా సమాచారం అందించారు. దీన్ని అధికార పార్టీ వారు వక్రీకరించి మా గ్రామ అభివృద్ధిని అడ్డుకుంటున్నారు. మా గ్రామ ప్రజలకు అన్యాయం చేస్తున్నారని భారతీయ జనతా పార్టీ, నాయకుల పై తప్పుడు ఆరోపణ చేస్తున్నారు. ఇప్పటికైనా బుద్ధి తెచ్చుకొని తప్పుడు ఆరోపణకు మీరు క్షమాపణ చెప్పాలని భారతీయ జనతా పార్టీ నాయకులు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు మట్ట నరేష్ గౌడ్,పట్టణ అధ్యక్షులు బాబీ దేవ్,రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మొగిలి దుర్గాప్రసాద్, జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణ గౌడ్,బిజెపి పార్టీ సీనియర్ నాయకులు బండేల రామచంద్రారెడ్డి, సురేందర్ గౌడ్, పాలకూర రవి గౌడ్, శ్యాంసుందర్ కృష్ణారెడ్డి, రఘుపతి పేట గ్రామస్తులు వినయ్ రెడ్డి,లింగారెడ్డి, పెద్దరాజు శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఓపెన్ టెన్త్ పరీక్షలో అభ్యర్థికి బదులుగా పరీక్ష రాస్తున్న ఘటనపై పోలీసులకు ఫిర్యాదు



**మిర్యాలగూడ ఏప్రిల్ 24:-** (వార్త మిర్రర్) మిర్యాలగూడ పట్టణంలోని ఓపెన్ పదో తరగతి పరీక్షలో ఒకరి బదులు మరొకరు పరీక్ష రాస్తున్న సమాచారంతో మిర్యాలగూడ తహసీల్దార్ ఎన్.హరిబాబు సమక్షంలో పరీక్ష రాసే వ్యక్తిపై పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు మండల విద్యాధికారి ఎల్.బాలునాయక్ తెలిపారు. గురువారం స్థానిక తహసీల్దార్ ఛాంబర్ లో జరిగిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ నెల 20నుండి మిర్యాలగూడ పట్టణంలోని బకాల్వాడ జడ్పిహెచ్ఎస్, జడ్పి బాలికల హెచ్ఎస్, ఉన్నత పాఠశాల, సెయింట్ మేరీ పాఠశాలలోనీ పరీక్ష కేంద్రాల్లో ఓపెన్ పదో తరగతి, ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రారంభమయ్యాయని, అంతా ప్రశాంతంగా జరుగుతున్నాయని, డిఇఓ, ఓపెన్ స్కూల్ జిల్లా కో ఆర్డినేటర్ లు తరచూ తనిఖీ చేశారన్నారు. గురువారం జడ్పి బాలికల హెచ్ఎస్ లో ఒకరి బదులు మరొకరు పరీక్ష రాస్తున్నారని మిర్యాలగూడ సబ్ కలెక్టర్ కు ఫిర్యాదు రావడంతో తహసీల్దార్ హరిబాబుతో వెళ్లి గువ్వా శ్రీనివాస్ బదులు ఎ. శ్రీనివాస్ రాస్తుండటంతో అతన్ని పట్టుకుని ఒన్ టౌన్ పోలీసులకు అప్పగించామని, ఫిర్యాదు చేశామని తెలిపారు. అదేవిధంగా పరీక్ష కేంద్రం చీఫ్ సూపరింటెండెంట్, డిపార్టుమెంటల్ ఆఫీసర్, ఇన్విజిలేటర్ లపై శాఖ పర చర్యలు తీసుకోవాలని కోరుతూ జిల్లా విద్యాశాఖాధికారి సిఫారసు చేశానని ఎంఇఓ తెలిపారు. ఈ రోజు కూడా డిఇఓ బిక్షపతి, ఓపెన్ స్కూల్స్ జిల్లా కోఆర్డినేటర్ నాయక్ పరీక్ష కేంద్రాలను తనిఖీ చేసి సంతృప్తి వ్యక్తం చేశారనీ తెలిపారు.

## నూతన వధూవరులకు రామన్న కల్యాణ కానుక



**దేవరకొండ ఏప్రిల్ 24 వార్త మిర్రర్** :దేవరకొండ మండలం మైనంపల్లి గ్రామంలో గత 5 సంవత్సరాలుగా ఆడపిల్ల వివాహ సమయంలో మైనంపల్లి మాజీ ఎంపీటీసీ కొర్ర గౌతమీ-రాంసింగ్ నాయక్ తన సొంతంగా 2016/- రూపాయలను రామన్న కల్యాణ కానుకను దేవరకొండ ఎమ్మెల్యే బాలునాయక్ గారి సూచనతో అందిస్తున్నారు నేడు మైనంపల్లి బ్రీడ్జితాండకు చెందిన నేనవత్ రమేష్ నాయక్ - లక్ష్మీ ల కుమార్తె సాయి సుప్రజా వివాహం సిరసనగండ్లగైరాన్ తండా కి చెందిన కిర్తిశేషులు వడిత్య లక్పతి నాయక్ చిట్టి ల కుమారుడు మల్లికార్జున్ తో జరిగింది ఈవివాహానికి హాజరై కానుకను అందించారు.వీరి పదవి కాలం అయిపోయిన కూడా కానుక ను అందిస్తున్నందుకు గ్రామస్థులు పలువురు అభినందిస్తున్నారు ఆయానవెంట మాజీ సర్పంచ్ సిత్య నాయక్.కాంగ్రెస్ నేతలు రత్తిస్వామి. హరి నాయక్ శ్రీను.బిచ్య రవి తదితరులు ఉన్నారు.


## వరి కొనుగోలు కేంద్రం ప్రారంభం



**వార్త మిర్రర్ ప్రతినిధి ఏప్రిల్ 24** :మల్లాపూర్ మండలంలోని గుండంపల్లి గ్రామానికి చెందిన ఐ కెపి సెంటర్లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎఎంసి చైర్మన్ అంతడుపుల పుష్పలత నరసయ్య ప్రారంభించారు. అనంతరం చైర్మన్ మాట్లాడుతూ దళారులను నమ్మి మోసం పోవద్దు వడ్లను ప్రభుత్వ కొనుగోలు సెంటర్లలోనే పోసి ఆరబెట్టి ప్రభుత్వ నిబంధనల ప్రకారం తేమశాతం వచ్చిన తర్వాత తూకం వేయించుకోవాలి ఐకెపి నిర్వాహకులు కూడా రైతులకు హమాలి, మిల్లుల పరంగా ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ నారాయణ, ఏఎంసి వైస్ చైర్మన్ ఇట్టేడి నారాయణరెడ్డి, మామిడి లక్ష్మారెడ్డి, దేవయ్య, వేణు, రాజతిరుపతి, నరేష్, గంగాధర్, విజయ్, మోహన్, అంజయ్య, అశోక్, సాయి రెడ్డి నిర్వహణ సభ్యులు, రైతులు, మహిళలు పాల్గొన్నారు.

# పహెల్గాంలో అమరులైన యాత్రికులకు కొవ్వొత్తుల నివాళి





**వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఏప్రిల్ 24:** జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలోని బస్టాండ్ లో పహెల్గాం దాడిలో అమరులైన యాత్రికులకు పార్టీలకు అతీతంగా కొవ్వొత్తులతో నివాళులర్పించారు. అనంతరం బస్టాండ్ నుండి గాంధీ విగ్రహం వరకు బారతమాతకు జై అంటు...ఉగ్రవాదానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించి మనవహారంగా ఏర్పడ్డారు. ఈ కార్యక్రమంలో మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.రామాజీపేట లో నివాళులు పాహెల్గాం ఉగ్రవాదుల దాడిలో అమరులైన యాత్రికుల మృతికి సంతాపం తెలుపుతూ రామాజీపేట్ గ్రామంలో యువకులు కొవ్వొత్తుల నివాళి అర్పించారు.ఈ ఘటనకు కారకులైన ఉగ్రవాదులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. అంతరం మృతి చెందిన యాత్రికుల ఆత్మ శాంతి చేకూరాలని కోరుతూ మౌనం పాటించారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచు వాసరీ రవి,ఉప సర్పంచ్ జకీలేటి హరీష్ రావ్,రామాలయ కమిటీ చైర్మన్ కోల రాజు, గ్రామ యువత నాయకులు సుదీర్ రెడ్డి, భూమారెడ్డి, రాజేష్, నాగరాజు, గంగారెడ్డి, విష్ణు, రవీందర్ రెడ్డి, బీమారెడ్డి, స్వామి రెడ్డి, రాజేందర్, నర్సారెడ్డి, రత్నాకర్, వంశీ, లింగం, నరసయ్య, స్వామి, మహేందర్, బీమయ్య, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## ప్రగతిలో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే వేడుకలు

**వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఏప్రిల్ 24:**జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలోని ప్రగతి ఉన్నత పాఠశాలలో 2024-25 విద్యా సంవత్సరం ముగింపు వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యూకేజీ విద్యార్థులకు ప్రత్యేకంగా గ్రాడ్యుయేషన్ డే ను ఘనంగా నిర్వహించారు. ముఖ్యంగా యూకేజీ విద్యార్థులు వారి మాటలతో అందరి మనసులను గెలిచాయి. ఈ సందర్భంగా ప్రగతి పాఠశాల ప్రిన్సిపాల్ బాలె శేఖర్ మాట్లాడుతూ, "చిన్నారుల్లో ప్రతిభకు మెరుగైన వేదికను అందించేందుకు మా పాఠశాల ఎల్లప్పుడూ కృషి చేస్తుందని. విద్యతో పాటు సాంస్కృతిక, క్రీడారంగాలలో విద్యార్థులు పాల్గొనడం ఎంతో ముఖ్యమని మేము నమ్ముతాం," అని అన్నారు.ఈ వేడుకలో పాఠశాల ప్రిన్సిపాల్ జయశ్రీ శేఖర్, అకాడమిక్ డైరెక్టర్ నిఖిల్ కుమార్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని బాలబాలికల ప్రతిభను ప్రశంసించారు.చివరగా పాఠశాల తరఫున ప్రతిభావంతులైన విద్యార్థులకు ప్రశంసాపత్రాలు, బహుమతులు అందజేసారు.



## శిరీష-నవీన్ యాదవ్ నిశ్చితార్థ కార్యక్రమంలో పాల్గొన్న బిఆర్ఎస్ జిల్లా నాయకులు డాక్టర్ ర్యాకల శ్రీనివాస్

**యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి :**భారత రాష్ట్ర సమితి అనాజిపురం గ్రామ శాఖ అధ్యక్షులు బాత్క అశోక్ యాదవ్ మేనకోడలు శిరీష -నవీన్ యాదవ్ గార్ల నిశ్చితార్థ కార్యక్రమంలో పాల్గొని కాబోయే నూతన వధూవరులను ఆశీర్వదించిన, బిఆర్ఎస్ జిల్లా నాయకులు సామాజికవేత్త డాక్టర్ ర్యాకల శ్రీనివాస్, భువనగిరి మాజీ ఎంపీపీ కేశవపట్నం రమేష్, బాత్క అశోక్ యాదవ్, బాత్క నవీన్ యాదవ్, కుటుంబ సభ్యులు తదితరులు నిశ్చితార్థ కార్యక్రమంలో పాల్గొన్నారు






## ఉగ్రవాదులను కఠినంగా శిక్షించాలి

### మృతులకు కొవ్వొత్తులతో నివాళులర్పిన్చిన సిపిఎం

**మిర్యాలగూడ ఏప్రిల్ 24:-** (వార్త మిర్రర్) కాశ్మీర్లో ఉగ్రదాడులకు పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని సిపిఎం రాష్ట్ర కమిట్ సభ్యులు డబ్బికార్ మల్లేష్ డిమాండ్ చేశారు. గురువారం సాయంత్రం సిపిఎం ఆధ్వర్యంలో ప్రాణాలు కోల్పోయిన వారికి కొవ్వొత్తులతో నివాళులర్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉగ్రవాదాన్ని పూర్తిగా నిర్మూలించేందుకు కేంద్రం కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. కాశ్మీర్ కు యాత్రికులుగా వెళ్ళిన అమాయక ప్రజలను ప్రాణాలు తీసుకున్నారని వారిని గుర్తించి కఠినంగా శిక్షించాలని కోరారు ప్రాణాలు కోల్పోయిన కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు ఆయూబ్, సీఐటీయూ నాయకులు గుణగంటి రాంచంద్రు, వేణు, వల్లపు దాసు మాధవరావు ఉన్నారు.

## ఎస్‌బీఐ జనరల్ లాభం రూ. 509 కోట్లు

ఎస్‌బీఐ జనరల్ ఇన్సూరెన్స్ మార్చితో ముగిసిన గత ఆర్థిక సంవత్సరం(2024%-%25) ప్రోత్సాహకర ఫలితాలు సాధించింది. నికర లాభం రెట్టింపునకుపైగా జంప్‌చేసి రూ. 509 కోట్లకు చేరింది. అంతక్రితం ఏడాది(2023%-%24) కేవలం రూ. 240 కోట్లు ఆర్జించింది.స్థూల ప్రీమియం ఆదాయం(జీడబ్ల్యూపీ) సైతం 11 శాతం ఎగసి రూ. 14,140 కోట్లను తాకింది. అంతక్రితం ఏడాది రూ. 12,731 కోట్ల జీడబ్ల్యూపీ సాధించింది. కంపెనీ సాల్వెన్సీ రేషియో ఆర్థిక పటిష్టతను సూచిస్తూ 2ను మించింది. నిబంధనల ప్రకారం 1.5 నిష్పత్తిని మించింది. ప్రభుత్వ రంగ బ్యాంకింగ్ దిగ్గజం ఎస్‌బీఐకు సాధారణ బీమా రంగ అనుబంధ సంస్థ ఇది.హెల్త్ ఇన్సూరెన్స్ విభాగం 19.2 శాతం, మోటార్ ఇన్సూరెన్స్ 31.2 శాతం వృద్ధిని నమోదు చేసుకోవడంతో కంపెనీ పటిష్టమైన పనితీరు కనబరిచింది. మెరైన్ కార్గో, ఇంజినీరింగ్, కమర్షియల్ లైన్స్ సహా ఇతర విభాగాలు కూడా బీమా కంపెనీ వృద్ధికి ఊతమిచ్చాయి.ఎస్‌బీఐ జనరల్ ఇన్సూరెన్స్ ఎండీ, సీఈఓ నవీన్ చంద్ర ఝా మాట్లాడుతూ '2025 ఆర్థిక సంవత్సరం పనితీరు కస్టమర్ సర్వీస్, వృద్ధి, లాభదాయకత పట్ల మా నిబద్ధతను ప్రతిబింబిస్తుంది. జీడబ్ల్యూపీ వృద్ధి 11.1 శాతం, పీఏటీలో 2.1 రెట్లు పెరుగుదలతో, మేము